# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 149 | వరంగల్ | బుధవారం, 25 ఫిబ్రవరి 2026 | పేజీలు : 02





మరో నూతన కార్యక్రమానికి కలెక్టర్ శ్రీకారం.. 2

# పాఠశాల ఘటనపై విచారణ

- గిరిజన గురుకులంలో క్షుద్ర పూజలు అవాస్తవం
- గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరీ డి.ఎస్ వెంకన్న





**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పడిన ఘటనపై రాష్ట్ర గిరిజన గురుకులాల సెక్రటరీ తో పాటు జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామని గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరీ డిఎస్ వెంకన్న తెలిపారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థినీలకు నాణ్యమైన ఆహారం అందించకపోవడం తో పాటు, విద్యా బోధన చేసేందుకు ఉపాధ్యాయులు లేకపోవడంతో 23న సోమవారం విద్యార్థినీలు రోడ్డుపై బటాయించడంతో రాష్ట్ర గిరిజన గురుకులాల సెక్రటరీ తో పాటు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం గిరిజన బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిఎస్ వెంకన్న మాట్లాడుతూ.. పదవ తరగతితో పాటు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సమన్వయంతో ఉపాధ్యాయులు కృషి చేయాల్సి ఉండగా సమన్వయం కొరవడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించకపోవడం, కాస్మోటిక్ చార్జీలు చెల్లించకపోవడం విద్యార్థినీలను ఆందోళన కలిగించిందని తెలిపారు. పాత, కొత్త బియ్యం తేడాతో భోజన తయారీలో జాప్యం జరిగిందని విచారణలో తేలింది అన్నారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ తో పాటు వార్డెన్ ను, ఉపాధ్యాయులను సూచించారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు పునరావృతం కాకూడదని, సమస్యలు పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షల సమయంలో ప్రిన్సిపాల్ హెడ్ క్వార్టర్ లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. విద్యార్థినీల సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఎలాంటి క్షుద్ర పూజలు జరగలేదని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రిన్సిపాల్ తన ఛాంబర్ లో సేవాలాల్ జయంతి వేడుకలను జరుపుకుందని తెలిపారు. క్షుద్ర పూజల పేరుతో వస్తున్న అపోహలను విద్యార్థినిలు నమ్మకూడదని సూచించారు. ఉన్నతాధికారులకు సమర్పించే నివేదికలో వారి ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రురు మున్సిపాలిటీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్ లను కైవసం చేసుకున్నందుకు రేవంత్ వారిని అభినందించారు. పార్టీ అభ్యర్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745








# షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు

## తప్పిన ప్రమాదం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తిలో సినిమా టాకీస్ వెళ్లే మార్గంలో దుస్స శివ (మెకానిక్), దుస్సా లక్ష్మి నివసిస్తున్న ఇంటిలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఇంటిలో ఉన్న సామాన్లు, స్థానికంగా మెకానిక్ పని చేస్తున్న శివ ఆటోమొబైల్స్ కి సంబంధించి స్పేర్ పార్ట్స్ వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న ఫైర్ ఇంజన్ అధికారులు సకాలంలో చేరుకొని మంటలను ఆర్పేశారు. విద్యుత్ శాఖ అధికారులు స్థానిక లైన్మెన్ తాళ్ల రామకృష్ణ, సిబ్బంది సమీపంలో ఉన్న విద్యుత్తును నిలిపివేశారు.పంచాయతీ కార్యదర్శి వెంకట చారి సంఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాదాన్ని జరగకుండా చర్యలు తీసుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడు, ఉప సర్పంచ్ గాదపాక కిరణ్ కుమార్, వార్డు సభ్యులు కామారపు సునీల్, కమ్మగాని సుధాకర్ గౌడ్, వారికి మనోధైర్యం కల్పించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని కోరారు.

### శివ కుటుంబాన్ని ఆదుకోవాలి

షార్ట్ సర్క్యూట్‌తో నష్టపోయిన పాలకుర్తికి చెందిన బైకు మెకానిక్ దుస్స శివ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని Ipwa రాష్ట్ర కార్యదర్శి అనంతోజు రక్షిత కోరారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఇంట్లో బియ్యము వంట సామగ్రి బట్టలు నిత్యవసర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి దుస్స శివ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే స్పందించి వారికి తగిన 5 లక్షల ఎక్స్ గ్రేషియా, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. దాతలు దాతృత్యం కలిగిన వ్యాపార వేత్తలు అందరూ చేయూతనియ్యాలని, నష్టపోయిన ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు






# మరో నూతన కార్యక్రమానికి కలెక్టర్ శ్రీకారం

## టార్గెట్ ఆరోగ్య జనగామలో 30 సంవత్సరాల వారికి స్క్రీనింగ్

**జనగామ, పాలకుర్తి వాణి :** ఆరోగ్య జనగామ కార్యక్రమాన్ని ఆదర్శ ప్రజారోగ్య కార్యక్రమంగా తీర్చిదిద్ది, జిల్లాను మధుమేహం, అధిక రక్తపోటు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ కట్టుబడి ఉండాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేయడం, నిరోధక, ప్రోత్సాహక ఆరోగ్య సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించడం లక్ష్యంగా... జిల్లాలో తొలిసారిగా కలెక్టర్ వినూత్న ఆరోగ్య కార్యక్రమం "ఆరోగ్య జనగామ" కి శ్రీకారం చుట్టారు. కాన్ఫరెన్స్ హల్ లోను డీఎంహెచ్ఓతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత



**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ఎడవెల్లి ఐలయ్య(మేస్త్రి) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం, నెల సరిపడా నిత్యావసరాలను అందజేశారు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు. సహాయ సహకారాలు ఉంటాయని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అమ్మ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి, మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి?

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** ప్రజా పాలన తెచ్చిన కాంగ్రెస్ పార్టీ గురుకుల పాఠశాలలో బాలికలకు సరైన వసతి లేక ఇబ్బందులు పడుతున్న అంశంపై దృష్టి పెట్టడం లేదని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ పోషాల పవన్ గౌడ్ వాపోయారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గూడూరు గ్రామంలో గురుకుల పాఠశాలలో చదువు చెప్పడానికి ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్యార్థులను పట్టించుకునే పాపాన ఎవరు పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు సమయానికి అన్నం పెట్టట్లేదనీ.. అర్ధరాత్రి పాఠశాలల ముందు క్షుద్ర పూజలు చేస్తున్నారన్నారు.

# పసికందును హత్య చేసిన వారిని శిక్షించాలి

## కుమ్మెర ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** తెలంగాణ యావత్ సమాజం తలదిచుకునేలా నగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజక కులానికి చెందిన కుటుంబం దైవ దర్శనానికి వెళ్ళితే టికెట్ లేదనే నెపంతో ఆ కుటుంబం పైన దాడి చేసి నెలల పసి కందు మరణానికి కారణమైన అగ్రకుల దూరహంకురులను తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని సీపీఐ ఎం ఏల్ లిబరేషన్ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో కొమ్మెర ఘటనకు నిరసనగా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాంబయ్య మాట్లాడుతూ.. దైవదర్శనానికి వెళ్లిన రజక కుటుంబ యజమాని గణేష్ అతని బంధువులతో పాటు ఆడవాళ్లను కూడా విచక్షణ లేకుండా బూతులు తిట్టి గదిలో వేసి బంధించి అత్యంత పాషవికంగా దాడి చేయడం అనాగరిక చర్యలకు పాల్పడిన దుండగులు నెలల పాపను కాళ్లపై వేసిన కనికరించకుండా నెలల పాపను అత్యంత పాశవికంగా కాళ్లతో తన్ని ఆ పసిపాప మరణానికి కారకులైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అగ్రకుల దృహంకారులను తక్షణమే శిక్షించి అరెస్టు చేసి శిక్షించాలని సాంబయ్య డిమాండ్ చేశారు. రజక సంఘం రాష్ట్ర నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, సిపిఐ ఎమ్మెల్యే వరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు రజిత, ఉద్యమకారుల సంఘం నాయకులు రాములు నాయక్ సంఘీ వెంకన్న. ఎమ్మార్పీఎస్ నాయకులు జలగం నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య. సిపిఎం సీనియర్ నాయకులు సోమ అశోక్ బాబు.అనుముల అంజిరావు, చిట్యాల సమ్మయ్య, పొలాస సోమయ్య.పొన్న యాకయ్య, ఏడవెల్లి దండయ్య, మార్కొండయ్య, సీపీఐ ఎం ఏల్ నాయకులు జీడీ సోమయ్య, మహంకాళి శ్రీనివాస్, కొనకటి కళింగరాజు, పెద్ది రాహుల్ పాల్గొన్నారు.



# బడికి టీవీ బహూకరించిన ఉపాధ్యాయుడు




**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** దర్దేపల్లి పాఠశాల నుంచి ఇటీవల వడిచెర్ల సధాకర్ పదవీ విరమణ పొందారు. విద్యార్థుల ప్రయోజనార్థమై పాఠశాలకు జీవితాంతం జ్ఞాపకంగా ఉండేవిధంగా రూ. 12 వేల విలువగల 32 ఇంచుల LED TV బహూకరించారు. బడి ప్రధానోపాధ్యాయులు దేవగిరి సూర్యప్రకాష్, ఉపాధ్యాయులు వెంకట నరసయ్య, నాగజ్యోతి అభినందించారు. వెంకటేషం, నాగజ్యోతి, శ్రీనివాసు, ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధనకు కార్యాచరణ చేపట్టడం అభినందనీయం



**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** రాష్ట్ర అభివృద్ధి కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి, వారి డిమాండ్లను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని జనగామ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు గుగులోతు రాములు (దేవ్ సింగ్) తెలిపారు. ముఖ్యమంత్రి ఆయా దిశగా నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు అనుముల అంజీరావు నివాసంలో నిర్వహించిన సమావేశంలో రాములు మాట్లాడుతూ.. రాష్ట్ర నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు తగిన గౌరవం, గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341